ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక


సంపుటి - 02 సంచిక -257 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 22 జూలై 2025

# 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే టార్గెట్

## 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష

### అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

### ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం



అమరావతి, **జూలై 21ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు. **మిగతాది 2లో...**



# భారత ఉప రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా

### అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ

### పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం

న్యూఢిల్లీ : **జూలై 21ఆంధ్ర ప్రగతి** )భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్(74) రాజీనామా చేశారు. తన పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. అనారోగ్య కారణాలతో, వైద్య సూచనల మేరకు రాజీనామా చేస్తున్నట్టు అనారోగ్య కారణాలతో జగదీప్ ధన్కర్ రిజైన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ పదవీ కాలం మరో రెండేండ్లు ఉండగానే నిర్ణయం ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని వివరించారు. **మిగతాది 2లో...**

# దిగొచ్చిన ప్రభుత్వం

## 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' జీవోను నిలుపుదల చేసిన ప్రభుత్వం

### ఆదివాసీల ఆందోళనలు నివృత్తి చేసే వరకు జీవో అమలు నిలిపి ఉంచాలన్న ప్రభుత్వం



అమరావతి, **జూలై 21ఆంధ్ర ప్రగతి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఆదివాసీలకు శుభవార్తను అందించింది. 'కొమురంభీమ్ కన్జర్వేషన్ కారిడార్' ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ని ప్రభుత్వం నిలుపుదల చేసింది. జీవో 49పై స్థానిక ఆదివాసీలలో అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని జీవోను నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. **మిగతాది 2లో...**

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

### క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల



అమరావతి, **జూలై 21ఆంధ్ర ప్రగతి**
గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు,**మిగతాది 2లో...**

# బెట్టింగ్ స్టార్లకు ఈడీ నోటీసులు!

### రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

**బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన కేసులో నోటీసులు**

**విచారణకు హాజరు కావాలంటూ తేదీలు ఖరారు**

**జులై 23న రావాలని రానా దగ్గుబాటికి పిలుపు**


2లో.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత


2లో.

గత నెలలో ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన అచ్యుతానందన్

2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా పని చేసిన అచ్యుతానందన్

2016 వరకు అసెంబ్లీకి ఎన్నికైన అచ్యుతానందన్

# సభాపర్వంలో సెగలు

### పార్లమెంట్‌లో భగ్గుమన్న ప్రతిపక్షాల నిరసనలు..

### ప్రతిపక్ష నేతగా మాట్లాడే అవకాశం ఇవ్వట్లేదు : రాహుల్

### జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసనకు 200 మంది సంతకాలు



న్యూఢిల్లీ **జూలై 21ఆంధ్ర ప్రగతి**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలి రోజే వాడీ వేడీగా జరిగాయి. ఇటు అధికార పక్షం, అటు ప్రతిపక్షాలు ప్రతి నిధులు పరస్పరం నినాదానాలతో హోరెత్తించారు. 'ఆపరేషన్ సిందూర్', ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. స్పీకర్ ఓం బిర్లా ఎంత వారించినా వాళ్లు నిరసనకు దిగడంతో లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. సోమవారం లోక్‌సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సిందూర్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. భారత్, పాక్‌ల మధ్య యుద్ధాన్ని నేను ఆపాను అంటూ ట్రంప్ ప్రగల్భాలు పలకడంపై మోడీ సభా వేదికగా వివరించాలని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. **మిగతాది 2లో...**


2లో.

# అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పేర్ని నాని!

రప్పా రప్పా కాదు...

రాత్రికి రాత్రి చేసేయాలన్న పేర్ని నాని

రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు

ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ పై

విచారణను రేపటికి వాయిదా వేసిన హైకోర్టు

# గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ రాయలసీమకు చేసిందేమీ లేదు.

మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.


2లో.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# బెట్టింగ్ స్టార్లకు ఈడీ నోటీసులు!

## రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు!

అమరావతి,**జూలై 21ఆంధ్ర ప్రగతి**
బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఈడీ పలువురు సినీ ప్రముఖులకు నోటీసులు జారీ చేసింది. రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు ఈడీ నోటీసులు ఇచ్చింది. విచారణకు హాజరు కావాలంటూ వారికి తేదీలను ఖరారు చేసింది.జులై 23న రానా దగ్గుబాటి, 30న ప్రకాశ్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో ఈడీ పేర్కొంది.బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖపట్నంలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ జరుపుతోంది. 29 మంది సినీ నటులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసింది.నిందితులు జంగిల్ రమ్మీ, జీత్‌విన్, లోటస్ 365 తదితర బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదంగా మారింది. వీరి ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకోవడంతో పాటు కొంతమంది ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ యాప్‌ల ద్వారా నిర్వాహకులు కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి.

## కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ కన్నుమూత

అమరావతి, **జూలై 21ఆంధ్ర ప్రగతి**
కేరళ మాజీ ముఖ్యమంత్రి వీఎస్ అచ్యుతానందన్ కన్నుమూశారు. గత నెలలో గుండెపోటుతో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 101 సంవత్సరాలు.అచ్యుతానందన్ 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్యమంత్రిగా ఉన్నారు. వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎం వ్యవస్థాపకుల్లో అచ్యుతానందన్ ఒకరు. 1967 నుంచి 2016 వరకు కేరళ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మూడుసార్లు విపక్ష నేతగా ఉన్నారు.
అచ్యుతానందన్ 1923 అక్టోబర్ 20న కేరళలోని అలప్పుజలో జన్మించారు. వెనుకబడిన నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. వివిధ ఫ్యాక్టరీల్లో పని చేస్తూ కార్మిక ఉద్యమంలోకి అడుగు పెట్టారు. స్వాతంత్ర్యానికి ముందు ట్రావెన్‌కోర్ రాష్ట్రంలో భూస్వాములపై పోరాటం చేసి జైలుకు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి.

# గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ రాయలసీమకు చేసిందేమీ లేదు.

**బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయం.**

**ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం.**

**అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమిపాలన.**

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి.**

**నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం దుద్యాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి.**





**నంద్యాల జూలై 21ఆంధ్ర ప్రగతి**
బనకచర్ల ప్రాజెక్టుతో రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం దుద్యాలలో నిర్వహించిన "సుపరి పాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్యతో కలిసి ఆయన గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమకు ఏ మాత్రం న్యాయం చేయలేదని విమర్శించారు. అభివృద్ధి పేరుతో చూపించినది ఎడారి పరిస్థితి మాత్రమేనని, కూటమి ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును పూర్తిచేసి రాయలసీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పని చేస్తోందని తెలిపారు. పులివెందులకు సైతం నీళ్ల ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ క్రమంగా అమలు చేస్తోందని చెప్పారు. పింఛన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తున్నామన్నారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి ప్రకటించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే కూటమి పాలనా ధ్యేయమని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి స్పష్టం చేశారు.

# సభాపర్వంలో సెగలు

**(మొదటి పేజి తరువాయి)**
అయితే.. స్పీకర్ ఓం బిర్లా తరు వాత చర్చల్లో అందుకు అను మతి స్తానంటూ చెప్పారు. అయినా సరే కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, ఎస్పీ, సీపీఐ(ఎం), సీపీఐ, ఎన్‌సీపీ తదితర ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు ప్రధాని మాట్లాడాల్సిందే నని పట్టుబట్టారు. సభ మొదలైన కాసేపటికే మధ్యాహ్నం 2 గంటల వరకూ వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతి పక్షాలు పట్టువీడకపోవడంతో సభ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది. తరువాత ప్రారంభమైన సభలో అదే పరిస్థితి కొనసాగడం తో చివరకు నేటికి సభను వాయిదా పడింది. ప్రతిపక్ష సభ్యుల ఆందోళన మధ్య రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఏ అంశంపై అయినా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కిరణ్ రిజిజు మరింత వివరణ ఇస్తూ, మధ్యాహ్నం 2.30 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఉందని, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంటే వాళ్లు (ప్రతిపక్ష ఎంపీలు) సభలో నిరసన తెలుపుతున్నారని, సమావేశాల తొలిరోజే ఇలా చేయడం సరికాదని అన్నారు.లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్నప్పటికీ తనను మాట్లాడనివ్వట్లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ సమావేశాల్లో అధికార పక్షం పక్షపాతంతో వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడటానికి అనుమతి ఇచ్చారని, తనకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదని విమర్శించారు. 'పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడేందుకు అనుమతి ఇచ్చారు. కానీ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నాతో సహా ప్రతిపక్ష సభ్యులను అనుమతించలేదు. ఇదో కొత్త తరహా విధానం. ప్రభుత్వం వైపు ఉన్న వాళ్లను మాట్లాడేందుకు అనుమతించినప్పుడు మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వడమే సంప్రదాయం. నేను లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు నాకు ఉంది. కానీ వారు నన్ను మాట్లాడనివ్వట్లేదు. అభిప్రాయాలను తెలియజేసే అవకాశం నాకు ఇవ్వట్లేదు' అని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావిస్తూ.. వాళ్లు చర్చించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతను కూడా మాట్లాడనీయాలని, ఆయన మాట్లాడేందుకు లేచినప్పుడు అనుతించాల్సి ఉంటుందని అన్నారు.
అవినీతికి పాల్పడిన అలహాబాద్ హైకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మపై వేటుకు రంగం సిద్ధమైంది. భారీగా నోట్ల కట్టలు పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై అభింశసన తీర్మానాన్ని ఎంపీలు పెట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజునే పార్టీలకతీతంగా ఇరు సభల్లోని 200ల మంది తీర్మానంపై సంతకాలు చేశారు. అనంతరం ఆ పత్రాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అందజేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, 217, 218 కింద జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి బీజేడీ, కాంగ్రెస్, జేడీయూ, సీపీఐ(ఎం), ఎన్‌సీపీ తదితర పార్టీల ఎంపీలతో పాటు వివిధ పార్టీల సభ్యులు కూడా మద్దతు తెలిపారు. అభిశంసన తీర్మానంపై సంతకాలు చేసిన వాళ్లలో రవిశంకర్ ప్రసాద్, రాహుల్ గాంధీ, సుప్రియా సూలే, కెసి వేణుగోపాల్, .కె.రాధాకృష్ణన్ తదితరులు ఉన్నారు. రాజ్యసభలోనూ జస్టిస్ వర్మను తొలగించాలని తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. 50 మంది ఆయనను తొలగించాలని ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కర్‌ను కోరారు.

# భారత ఉప రాష్ట్రపతి ధన్కర్ రాజీనామా

**(మొదటి పేజీ తరువాయి)**
తన పదవీ కాలంలో మద్దతుగా నిలిచినందుకు రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, పార్లమెంటు సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నట్టు వివరించారు. దేశ ఉజ్వల భవిష్యత్తుపై చాలా విశ్వాసం ఉన్నదని జగదీప్ ధన్కర్ తన రాజీనామా లేఖలో వివరించారు. ఈ మేరకు భారత ఉపరాష్ట్రపతి ఎక్స్ ఖాతా.. రాష్ట్రపతికి ఆయన పంపిన లేఖను పోస్ట్ చేసింది. సోమవారం పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన రోజే ధన్కర్.. తన పదవికి రాజీనామా చేయటం గమనార్హం.
జగదీప్ ధన్కర్.. 2022, ఆగస్టు 11న భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 2027 వరకు ఆయన పదవీ కాలం ఉన్నప్పటికీ.. దానికి రెండేండ్ల ముందే రాజీనామా చేశారు. ఆయన అంతకముందు 1990-91 మధ్య కేంద్ర మంత్రిగా పని చేశారు. 2019-22 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఆయన సేవలందించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఉన్న సమయంలో ఆయనకు, అక్కడి మమతా బెనర్జీ సర్కారు మధ్య తరచూ విభేదాలు తలెత్తాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గవర్నర్‌గా జగదీప్ ధన్కర్‌ను నియమించి కావాలనే రాజకీయాలు చేస్తోందన్న విమర్శలు ఆ మధ్య ప్రతిపక్షాల నుంచి వెల్లువెత్తాయి. అయితే గవర్నర్‌గా ఉన్న ఆయనను.. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలో గల ఎన్డీయే ప్రభుత్వం ఉపరాష్ట్రపతిని చేయటం గమనార్హం. ఉపరాష్ట్రపతిగా ఉన్న ఆయన.. రాజ్యసభ చైర్మెన్‌గా కూడా పని చేశారు. సభలో ఆయన వ్యవహారశైలిపై ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా పలు సందర్భాల్లో అసంతృప్తిని వ్యక్తం చేశారు. బీజేపీకి అనుకూలంగా ఆయన వ్యవహారముండేదని విమర్శలూ వారి నుంచి వచ్చాయి.

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అమరావతి డిక్లరేషన్

**(మొదటి పేజి తరువాయి)**
ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీటీఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం.2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు. 2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు- చేయాలని ప్రణాళిక చేశారు.
గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# దిగొచ్చిన ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)**
జీవోను నిలిపివేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క, తుడుం దెబ్బ ఆదివాసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, వారి ఆందోళనలను నివృత్తి చేసే వరకు జీవో అమలును నిలిపి ఉంచాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. జీవో 49 ద్వారా కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో 3 లక్షల ఎకరాల అటవీ భూమిని కన్జర్వేషన్ ఫారెస్ట్ కారిడార్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే, కన్జర్వేషన్ కారిడార్ వల్ల తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని ఆదివాసీ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కి తగ్గింది!

# 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే టార్గెట్

**(మొదటి పేజీ తరువాయి)**
అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.
బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

# ఆధారాలతోనే ఎంపి మిధున్ రెడ్డి అరెస్ట్

## జిల్లాకో సైబర్ క్రైమ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు -హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

శ్రీసత్యసాయి,**జూలై 21ఆంధ్ర ప్రగతి**
అవనీతిపై ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎంపి మిథున్ రెడ్డి అరెస్ట్ విషయంలో అన్ని ఆధారలతోనే ముందుకు వెళ్లామని అన్నారు. సోమవారం ఆమె శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో వైసిపి ఎంపి మిథున్‌రెడ్డి అరెస్టు, రిమాండ్ గురించి మాట్లాడారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలని చెప్పారు. కోర్టు రిమాండ్ విధించిందంటే మనం గౌరవించాలని అన్నారు. న్యాయస్థానానికి సరైన ఆధారాలు ఇవ్వకపోతే రిమాండ్‌కు ఇవ్వరు కదా అని అన్నారు. ప్రొసీజర్ యథావిధిగా సాగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లు పనిచేస్తున్నాయని చెప్పారు. జిల్లాకు ఒక సైబర్ క్రైమ్ పీఎస్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. ప్రతి నియోజకవర్గం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటున్నట్లు- వివరించారు. ప్రతి పోలీసు స్టేషన్‌కు రెండు డ్రోన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. ఒక ఎంపీని అరెస్ట్ చేయాలంటే అన్ని ఆధారాలు ఉంటే తప్ప అరెస్టు చేయమన్నారు. పక్కా ఆధారాలతోనే ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు. అక్రమ అరెస్ట్ అంటే.. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిందని ఆమె వ్యాఖ్యానించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించి ఫైళ్ల దహనం కేసు, అటవీ భూముల్లో అక్రమ నిర్మాణాలపై కేసులో ఇంకా విచారణ కొనసాగుతూనే ఉందని.. ఇంకా ముగిసిపోలేదని ఆమె అన్నారు. గండికోటలో బాలిక హత్య కేసుకు సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో నిందితుడి పై క్లారిటీ వస్తుందని హోం మంత్రి తెలిపారు. ఇక గుహ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అని చెప్పి సాక్షి క్యాలెండర్ విడుదల చేసారు అన్నారు. అలాగే డిఫెన్స్ పరిశ్రమ మడకశిరలో రాబోతుందని ఆమె తెలిపారు. ఒక్క ఛాన్స్ అన్న పాపానికి 20 సంవత్సరాలు రాష్ట్రం వెనక్కి వెళ్లనుందని ఆమె గత ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నాడు-నేడు కార్యక్రమం అంతా పైన పటారం.. లోన లోటారంలా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఆ కార్యక్రమంపై విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఆమె అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 22 జూలై 2025

# భారత గైనకాలజీ వైద్య నిపుణుల సంఘం నంద్యాల శాఖ ప్రారంభం.

వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ.

శాఖ ప్రారంభించిన మాజీ రాష్ట్ర గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మాణిక్యరావు.

మహిళా వైద్యులు తమ సేవా కార్యక్రమాలు మరింత ముమ్మరం చేయాలి: ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.




గైనకాలజీ వైద్యుల నంద్యాల శాఖ ప్రారంభించిన మాజీ రాష్ట్ర గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మాణిక్యరావు.



గైనకాలజీ వైద్యుల నంద్యాల శాఖ నూతన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి,డాక్టర్ వసుధ, కోశాధికారి సునీతలతో అతిధులు.




గైనకాలజీ వైద్యుల నంద్యాల శాఖ ప్రారంభించి ప్రసంగిస్తున్న గైనకాలజీ వైద్యుల రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ మాణిక్యరావు.



సమాఖ్య పూర్వ అధ్యక్షుల ప్లేకార్డులతో నంద్యాల గైనకాలజీ వైద్యుల శాఖ నూతన కార్యవర్గం

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 21:**
ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్యుల జాతీయ సమాఖ్య కు అనుబంధంగా, ఆంధ్రప్రదేశ్ ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్యుల సొసైటీలో భాగంగా నంద్యాల శాఖ ను మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గైనకాలజీ వైద్యుల సంఘం అధ్యక్షులు,ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మాణిక్యరావు ప్రారంభించారు.నూతన అధ్యక్షురాలుగా ఎన్నుకోబడ్డ డాక్టర్ చిత్తలూరి నాగమణి అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ వసుధ రాణి, కోశాధికారి డాక్టర్ పెసల సునీత ల నిర్వహణలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మాణిక్యరావుతో పాటు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, కర్నూలు వైద్య కళాశాల గైనకాలజీ శాఖాధిపతి డాక్టర్ సావిత్రి, నంద్యాల వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓ.లలిత, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,మాజీ అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు అతిధులుగా పాల్గొని ప్రసంగించారు.
జ్యోతి ప్రజ్వలన చేసి శాఖను ప్రారంభించిన తర్వాత డాక్టర్ మాణిక్యరావు మాట్లాడుతూ గైనకాలజీ వైద్య నిపుణుల జాతీయ సమాఖ్యలో దేశంలో 345 శాఖలలో 45 వేల మంది గైనకాలజీ నిపుణులు సభ్యులుగా ఉన్నారని,ఇంతవరకు నంద్యాల ప్రసూతి,స్త్రీ వ్యాధి వైద్యులు కర్నూలు జిల్లా శాఖలో సభ్యులుగా ఉన్నారని, నంద్యాల జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో, దాదాపు 100 మంది స్త్రీ వ్యాధి వైద్యులు నంద్యాలలో ఉండడంతో నంద్యాల ప్రత్యేక శాఖను ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ శాఖ ద్వారా వారి వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకునే వైద్య సదస్సులు నిర్వహించుకోవడంతోపాటు కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని ఆ గ్రామాల్లోని మహిళలు అందరికీ అవసరమైన పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య రక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. డాక్టర్ నాగమణి, డాక్టర్ వసుధ రాణి మాట్లాడుతూ తమ సంఘం ద్వారా ఆధునిక వైద్య విధానాలపై వైద్యులకు సదస్సులు నిర్వహించి తద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి దోహదం చేస్తామన్నారు. సామాజిక సేవలు కొనసాగిస్తామన్నారు.డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ గెలివి సహదేవుడు మాట్లాడుతూ సామాజిక సేవలు గతం నుంచి కూడా నంద్యాల మహిళా వైద్యులు చేస్తున్నారని,వాటిని మరింత విస్తృతం చేయాలని కోరారు. అదే సమయంలో ఐఎంఏ మాతృ సంస్థని బలోపేతం చేయాలని కోరారు. డాక్టర్ సావిత్రి, డాక్టర్ లలిత మాట్లాడుతూ సంఘం సభ్యుల సంఖ్యను పెంచుకుని ఐక్యతతో బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిధులను నంద్యాల గైనకాలజీ వైద్య నిపుణులు జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు. ప్రసూతి, స్త్రీ వ్యాధి వైద్య నిపుణుల జాతీయ సమాఖ్య నంద్యాల శాఖ నూతన కార్యవర్గం అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, కార్యదర్శిగా డాక్టర్ వసుధ రాణి, కోశాధికారిగా డాక్టర్ మద్ది సునీత,సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ నాగరేఖ, డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ హిందూమతి, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ నెట్ల శిల్ప, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ శివ జ్యోతి ,డాక్టర్ జి.అనూష, డాక్టర్ రాధిక, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ రజినీ, డాక్టర్ తనుజ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నంద్యాలలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం.

ప్రారంభించిన జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.

జాతీయ స్కూల్ చెస్ టోర్నమెంట్ కు రాష్ట్ర జట్టు ఎంపిక.



రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో పోటీ పడుతున్న క్రీడాకారులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 21:** ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఆదివారం స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది.రాష్ట్ర చెస్ సంఘం నిర్వాహక కార్యదర్శి, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం మేధాశక్తిని పదును పెట్టే క్రీడ అని, క్రీడాకారులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని తల్లిదండ్రులను,విద్యా సంస్థల నిర్వాహకులను కోరారు. నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్ మాట్లాడుతూ నంద్యాలలో చెస్ సంఘం ఆధ్వర్యంలో తరచూ చెస్ టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా ఈ క్రీడకు నంద్యాలలో మంచి ప్రాచుర్యం వచ్చిందన్నారు. లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పి.వి. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చదరంగంలో విజయానికి పావులు కదిపిన విధంగానే జీవితంలో విజయం సాధించడానికి సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ నెరవాటి కృష్ణ సాయి రోహిత్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ పి.వి సుధాకర్ రెడ్డి లతో పాటు రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర రెడ్డి,కోశాధికారి అమిదేల జనార్ధన్,నేషనల్ ఆర్బిటర్ గోవింద జీయర్,జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, టోర్నమెంట్ కోఆర్డినేటర్ సుజాత, వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రుణాలు మంజూరు చేయండి.

-ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 21:**
ఉమ్మడి జిల్లాలో అట్టడుగునా నివసిస్తున్న గిరిజనులకు ఎటువంటి బ్యాంక్ లింక్ తో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం కర్నూలు నగరంలోని బిర్లా గేట్ వద్ద ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో డి టి డబ్ల్యూ కొండయ్య ని రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తన సంఘ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలకు సంబంధించిన అంశాలపై వినతి పత్రాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎక్కువ శాతం గిరిజనులు నివసిస్తున్నారని, ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోక ఆమడ దూరంలో ఉన్నారని, ఉపాధి లేక, ఉద్యోగం లేక, వ్యాపారం లేక అలమట్టిస్తున్నారని గుర్తు చేశారు. ఎటువంటి బ్యాంకు తో సంబంధం లేకుండా ఎస్టీ కార్పొరేషన్ ట్రైకర్ ద్వారా రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పనకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు అయ్యాయని, అందులో భాగంగానే ఎస్టీలకు కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు.అదేవిధంగా గిరిజన ప్రాంతాల్లో పోడు వ్యవసాయ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజన రైతులకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఎన్నో ఏళ్లుగా వర్కర్లుగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు సరైన సమయంలో జీతాలు చెల్లించడం లేదన్నారు. ప్రతి నెల వేతనాలు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.
గిరిజన ఆశ్రమ పాఠశాల, కళాశాల బాలికల, బాలురు వసతి గృహాల్లో భవనాలు శిథిలవస్థకు చేరాయని, భారీ వర్షం పడినప్పుడల్లా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అరకుర వసతులతో విద్యార్థిని విద్యార్థులు ఎన్నో అవస్థలు పడుతున్నారని, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.
మరమ్మత్తులు చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించి టెండర్లకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో చాలా చోట్ల ఇదే సమస్యతో విద్యార్థులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రతి పాఠశాలకు వెళ్లి శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మరమ్మత్తులకు చర్యలు చేపట్టాలనీ గిరిజన సంక్షేమ శాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ కార్యదర్శి రవి నాయక్, ప్రకాశం జిల్లా కార్యదర్శి రాము నాయక్, ఆలూరు తాండవాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కీం లను ఇప్పిస్తాం అని10.60. కోట్లు మింగేసిన కేటుగాళ్లను అరెస్టు చేయాలి.

ఎస్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు పొందాలంటే బ్యాంకర్లు లెటర్లు ఇవ్వాలి

లెటర్లు ఇవ్వాలంటే అనేక సూరిటీలు అడిగే బ్యాంకర్లు ఏ షూరిటీ లేకుండా ఎలా లెటర్లు ఇచ్చారు.

బ్యాంక్ అధికారులకు ఎంత ముట్టాయో తెలియాలి.

బ్యాంక్ అధికారులపై సిబిసిఐడి విచారణ చేపట్టాలి.

నోటీసులు వచ్చేవరకు తెలియని గిరిజనులు లబోదిబోమంటున్న గిరిజనులు.

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్. ఎస్.కె బాలనాయక్. డిమాండ్..




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 21:**
రాష్ట్రంలోని అమాయక ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులను గుర్తించి వారి వద్ద ఆధార్ కార్డులు సేకరించి ప్రభుత్వ స్కీంలను అందజేస్తామని వారికి తెలియకుండా వారి ఆధార కార్డులపై లక్షల్లో రుణాలు తీసుకున్న వారిని కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై అదే విధంగా బ్యాంకర్లపై కూడా ఉందని ఆయన ఆవేదాన్ని వ్యక్తం చేశారు. ఎస్టి కార్పొరేషన్ లోసబ్సిడీ లోన్లు తీసుకుంటామంటే బ్యాంకు నుండి లెటర్లు ఇవ్వాల్సిన బ్యాంక్ అధికారులు లెటర్లు ఇవ్వకుండా అనేక సూరిటీలు అడుగుతారని అలాంటి వారు ఎలాంటి సూరిటీ లేకుండా 10 కోట్ల 60 లక్షల రూపాయలు ఎలా విస్తారని బ్యాంక్ అధికారులను ఆయన ప్రశ్నించారు. వారికి జరిగిన అన్యాయాన్ని గత నెలకిందటే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయమని చెప్పిన ఇంతవరకు అధికారులు ఎందుకు నిమ్మకు నేరెత్తినట్టు ఉన్నారో అర్థం కావట్లేదని ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వారిపైన కఠిన చర్యలు తీసుకొని వారి వద్ద నుంచి ఆ డబ్బును రిక్వైరీ చేయాలని అమాయక గిరిజనులను ఇబ్బందులు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టడానికైనా సిద్ధమని ఆయన డిమాండ్ చేశారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 21:**
రాష్ట్రవ్యాప్తంగా 9రోజుల నుండి మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సమ్మె సమ్మె బాట పట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో నంద్యాల మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెను చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలను పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని మున్సిపల్ కార్మికులలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాల పెంచాలని పలు న్యాయమైన డిమాండ్లను తీర్చాలని సమ్మె చేపట్టారు. సోమవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సమ్మె నిర్వహిస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి తన మద్దతును తెలియజేశారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్మికులకు పూర్తి భరోసా కల్పించాలని పేర్కొన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని వారి జీతభత్యాలను 26 వేల రూపాయల వరకు పెంచాలని కోరారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో కరోనా పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల పక్షాన నిలిచారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంపద సృష్టించామని, ఆర్థిక పరిస్థితులకు ఎటువంటి ఇబ్బందులు లేదని చెబుతున్నారని, అటువంటి ఈ ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యొక్క డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదో చెప్పాలన్నారు. సమ్మె బాట పట్టిన కార్మికుల యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ కార్మికులు ఎన్నడూ కూడా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రోడ్లపైకి వచ్చి సమ్మె చేసిన పరిస్థితులు లేవని, ఈ కూటమి ప్రభుత్వంలో కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించలేక పోవడం వల్ల సమ్మె చేయాల్సి వచ్చిందని తెలుస్తుందన్నారు. కార్మికులకు 26 వేల జీతాన్ని ఇవ్వాలని ఆప్కాస్ రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని అలాగే రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు చేయాలని ,వారి యొక్క సమస్యలన్నింటినీ పరిష్కరించి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైఎస్ఆర్సిపి నంద్యాలజిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నంద్యాలజిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పివి రమణ, కౌన్సిలర్స్ ఆరిఫ్, సాధిక్ భాష, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ నాయక్ , జలీల్ భాషా, పాల్గొన్నారు.

# నంద్యాలలో జాబ్ మేళా భారీ సక్సెస్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 21:**గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఆదేశాల మేరకు జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి 36 వార్డ్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాది ఖానా నందు సెట్కూర్ సీఈఓ వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయ్ మెంట్ అధికారి పి.సోమ శివారెడ్డి మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి ,టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ మునియార్ ఖలీల్ ,టీడీపీ క్లస్టర్ ఇంచార్జి ఉప్పరి సురేష్ కుమార్ , టిడిపి 36 వార్డు ఇన్చార్జి మారుతి ప్రసాద్ పాల్గొని అభ్యర్థుల కు పలుసలహాలు సూచనలు ఇవ్వడము జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.11 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 580 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో 675 అభ్యర్థులు హాజరు కాగా 356 మంది ప్రైవేట్ కంపెనీ లో ఉద్యోగ అర్హత సాధించారు అని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి. శ్రీకాంత్ రెడ్డి తెలియచేశారు.

# అభిరుచి మధు ఆధ్వర్యంలో

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి పార్టీ సిద్ధం.!

**-నంద్యాల జిల్లా కమిటీ ఎంపిక.... -స్థానిక సంస్థల్లో సైనికుల్లా పనిచేయాలి.**

**-పోటీలో నిలబడే అభ్యర్థులను గెలిపించుకుందాం - బిజెపి అభివృద్ధిని పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేయండి.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 21:**

నంద్యాల జిల్లాలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి పార్టీ సిద్ధమైందని జిల్లా ఇంచార్జి పోతుగుంట రమేష్ నాయుడు,నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో పార్టీ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పోతుగుంట రమేష్ నాయుడు,నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు జిల్లా కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో జరగబోయే స్థానిక సంస్థల్లో బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి జిల్లా కమిటీని ప్రకటించామని అన్నారు.కమిటీలో అన్ని ప్రాంతాలు,అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారిని కమిటీలో తీసుకొని అందరికీ న్యాయం జరిగిందన్నారు.స్థానిక సంస్థల్లో నిలబడే అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.ప్రతి బిజెపి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని అన్నారు.కూటమి ప్రభుత్వంలో బిజెపి పార్టీకి రావాల్సిన సీట్లు వస్తాయని అన్నారు. బిజెపి పార్టీ గత 21 ఏళ్లుగా చేస్తున్న అభివృద్ధిని పట్టణ ,గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.స్థానిక సంస్థల్లో బిజెపి పార్టీ విజయకేతనం ఎగురవేయాలన్నారు.జిల్లా వైస్ ప్రెసిడెంట్లుగా డోన్ కు చెందిన ఎస్.వి రమణ,నంద్యాలకు చెందిన నిమ్మకాయల సుధాకర్,బనగాన పల్లె కు చెందిన ఎస్.కె.చాందిని, శ్రీశైలం కు చెందిన దుపటి మురళీధర్ చౌదరి,నంద్యాలకు చెందిన సెగిరెడ్డి ఉపేంద్రనాథ్ రెడ్డి,పసుపుల రవీంద్ర కుమార్ ,జిల్లా జనరల్ సెక్రటరీలుగా డోన్ కు చెందిన ఓ.కిరణ్,నంద్యాలకు చెందిన కసెట్టి చంద్రశేఖర్,బనగానపల్లి కి చెందిన ఏ.శివ కృష్ణ యాదవ్.జిల్లా సెక్రటరీలుగా డోన్ కు చెందిన పత్తి.నాగ మోహన్,నంద్యాలకు చెందిన ఇనుగురు జయలక్ష్మి,కె.భరత్ కుమార్,ఆళ్లగడ్డ కు చెందిన మనుప్రియా రెడ్డి,నందికొట్కూరు కు చెందిన ఈ.శంకర్ గౌడ్,నంద్యాలకు చెందిన పి. రోజమ్మా.జిల్లా ట్రేజరర్ నంద్యాలకు చెందిన పసుపుల శివ సాయి,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శ్రీశైలం కు చెందిన చింతా నాగేశ్వర రావు,జిల్లా ఐటీ కన్వీనర్ ఏ.వీరేశ్ కుమార్ లు ఎంపికయ్యారని అన్నారు.

# రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం.

**పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ.**





**ఆంధ్ర ప్రగతి కర్నూలు టౌన్ జూలై 21:**
రాష్ట్రంలో విద్యారంగ సమస్యను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ అన్నారు.సోమవారం నాడు కర్నూలు కలెక్టరేట్ ఎదుట కేజీ నుండి పీజీ వరకు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ పి.డి ఎస్.యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్సుమెంట్స్ స్కాలర్షిప్ల నేటి వరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టం పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. పుస్తకాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్న వారిపై నేటి వరకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు అద్దభవనాల్లో ఆకలి కేకలతో ఆలమటిస్తున్నారని, తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మెటిక్, మెస్ చార్జీలు పెంచాలని హాస్టల్ విద్యార్థులకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాడు యువగలం పాదయాత్రగా ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న రెండు లక్షల 50 వేల అన్ని రకాల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ప్రధానంగా జిల్లాలో ఆదోనిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతనంగా శాశ్వత భవన నిర్మించాలని, ఎమ్మిగనూరు ఆదోని మధ్యన ఉన్న మెడికల్ కళాశాల పాలన పున ప్రారంభించి త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలు చేయడం దారుణమని అన్నారు. ఈనెల 25వ తారీఖున విజయవాడ నగరంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగా సంస్థలు పరిష్కరించాలని కోరుతూ పెద్ద ఎత్తున ధర్నాను నిర్వహించబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షాహీద్, జిల్లా సహాయ కార్యదర్శి కె. సోమశేఖర్ మద్రిస్వామి, అఖిల్,పి.వై.ఎల్ జిల్లా నాయకులు నవీన్,సురేంద్ర,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు వినోద్,కిరణ్,వంశీ,హరి,వినయ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టును ఖండిస్తున్నా

**- కేసులకు భయపడే ప్రసక్తే లేదు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు.**

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 21:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని లిక్కర్ స్కామ్ కేసులో ఇరికించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, తాము కేసులకు భయపడే ప్రసక్తే లేదని భవిష్యత్తులో మూల్యం చెల్లించక తప్పదని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కూటమి ప్రభుత్వ నేతలపై మండిపడ్డారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం నేతలు వైయస్ఆర్సీపీ నాయకుల పై కార్యకర్తలపై అలాగే సోషల్ మీడియా యాక్టివిష్టులపై తప్పుడు కేసులు బనాయిస్తూ జైళ్ళ లోకి నెడుతున్నారని, ఇటువంటి కక్షపూరిత విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది దాటిపోతున్న కూడా రాష్ట్రంలో ప్రజలకు మంచి చేయాలనే ఆలోచన లేదని, అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కకు నెట్టి కేవలం వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులపై, అలాగే ప్రభుత్వంలో పని చేసిన ఉన్నత స్థాయి అధికారులైన ఐఏఎస్ లు , ఐపీఎస్ ల పై క్షపూరితంగా వ్యవహరిస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కేసులు పెట్టి జైళ్ళ లోకి నెడుతున్నారని అన్నారు. లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి చార్జి షీట్ లో పేరు చేర్చడం కూటమి ప్రభుత్వ దుర్మార్గ చర్యలకు పరాకాష్ట అన్నారు. లిక్కర్ స్కామ్ లో నాడు యాభై వేల కోట్లు దోచుకున్నారని, 40 వేల కోట్లు దోచుకున్నారని, మరోసారి 30 వేల కోట్లు దోచుకున్నారని, మూడు వేల కోట్లు దోచుకున్నారని, నేడు 2వేల కోట్లు దోచుకున్నారని కూటమి నేతలు అసత్యపు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. డైవర్ట్ పాలిటిక్స్ కు కేరాఫ్ అడ్రస్ గా



కూటమి ప్రభుత్వ నేతలు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. తిరుపతి లడ్డు విషయంలో చేసిన రాద్ధాంతం ప్రజలు మరచిపోరని అన్నారు. ఎల్లో మీడియాని అడ్డుపెట్టుకొని అనేక కథనాలను వండి వారుస్తూ ప్రజల దృష్టిని మరలుస్తున్నారని పేర్కొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతున్నదని, అడుగడుగునా బెల్టు షాపులు నిర్వహిస్తూ త్రాగండి తూగండి అనే రీతిలో నేడు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు విషయం రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేదని కేంద్ర ప్రభుత్వం చట్ట పరిధిలో తన పని తాను చేసుకొని వెళ్లిందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పంచుకున్న సోషల్ మీడియా యాక్టివిష్టులను అరెస్టులు చేసి రిమాండ్లు, తప్పుడు కేసులను బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలం దాటిపోయిందని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారా లేదో ప్రజలకు తెలియజేయాలన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఎంతవరకు అమలు చేశారు? ఎంతమంది తల్లులకు వారి ఖాతాల్లో నగదును బదిలీ చేశారో చెప్పాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమ్మబడి పథకం సంబంధించి తల్లుల ఖాతాలలో నగదును బదిలీ చేశామని పేర్కొన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో గత ప్రభుత్వం ఇచ్చిన పథకాల కంటే ఎక్కడ కూడా ఒకరికైనా ఎక్కువ ఇచ్చిన దాఖలాలు లేవని, నంద్యాలలోని వివిధ వార్డులలో ఇప్పటికీ కూటమి ప్రభుత్వం హయాంలో తల్లికి వందనం పథకంలో భాగంగా ఇచ్చిన నగదు బదిలీల సంఖ్యను వివరించారు. తల్లికి వందనం అనే పథకం ఎంత మందికి ఇచ్చారు ఎంత బదిలీ చేశారు అన్నది ప్రజలకు పారదర్శకంగా చెప్పాల్సిన అవసరం ఉందని సూటిగా ప్రశ్నించారు. కేవలం కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి నేతలను అణిచివేయాలని చిత్తూరులో పెద్దిరెడ్డి కుటుంబాన్ని అణచివేసేందుకు చేసిన కుట్రలో భాగంగా ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేసి కేసులో ఇరికించారని, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాగే వైఎస్సార్సీపీ కి చెందిన మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను అరెస్టు చేశారని వెల్లడించారు. సీనియర్ ఐపీఎస్ లు, ఐఏఎస్ ల ను కూటమి ప్రభుత్వం యొక్క కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నదని, ఆ అధికారులు వారి ఉద్యోగాలకు రాజీనామాలు చేసి వెళు తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటామనుకోవడం పొరపాటని, తప్పుడు విధానాలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దింపుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడ దాల్మిల్ అమీర్ బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమృత రాజ్, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు టీవీ రమణ, కౌన్సిలర్స్ విజయభాస్కర్, శాదిక్ భాష, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, జలీల్, కాల్వ నాగరాజు, ఎర్రన్న, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# చిరంజీవి పుట్టినరోజు వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 21:** నంద్యాల టీడీపీ కార్యాలయం నందు చిరంజీవి పుట్టినరోజు వేడుకల పోస్టర్ను మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆవిష్కరించారు. చిరంజీవి రామ్ చరణ్ యువత జిల్లా అధ్యక్షులు, జనసేన నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి ఆధ్వర్యంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్ను ఆవిష్కరించారు. వచ్చే నెలలో చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా నంద్యాలలో వారం రోజులపాటు చేయబోయే సేవా కార్యక్రమాల గురించి మంత్రి ఫరూక్ కు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి వివరించారు.ఈ సేవా కార్యక్రమాలలో తాను కూడా పాల్గొంటానని మంత్రి ఫరూక్ తెలిపారు. సేవా కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి ఒక్కరిని మంత్రి ఫరూక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, జనసేన నాయకులు సాయి జయంత్, వెంకటేష్, నాగార్జున, సురేష్, బ్లడ్ అప్పు, సలీం, విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

**విదేశీ మీడియా తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు**

**లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి**

న్యూఢిల్లీ,**జూలై 21** రెఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగుతోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ మీడియా కావాలనే ప్రమాదంపై అనుచిత వార్తలు ప్రచారం చేస్తోందని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌లకు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు- తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్‌కు నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ పక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు. ఇది భారతదేశ పౌర విమానయాన రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా ఆయన అభివర్ణించారు. దర్యాప్తు పక్రియలో నిష్పాక్షికతను మంత్రి సమర్థించారు. కొన్ని విదేశీ మీడియా సంస్థలు ఈ ప్రమాదంపై తమ సొంత కథనాలను రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. అలాంటి కథనాలను తాను గమనించానని, వాటిని నమ్మొద్దన్నారు. ఈ సందర్భంగా, ఎయిర్ ఇండియా లేదా బోయింగ్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడం కాదని, తమ లక్ష్యం కేవలం సత్యాన్ని వెలికితీసేందుకేనని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దర్యాప్తు పక్రియను అందరూ గౌరవించాలని, నిజమైన సమాచారం తుది నివేదిక ద్వారా బయటకు వస్తుందని ఆయన వెల్లడించారు.

# విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

**విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం కృషి చేయండి. -ఎస్సై చిన్న పీరయ్య.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 21:** విద్యార్థులు, యువత మత్తు పదార్థాల బారినపడి వారి జీవి తాలను చిత్తు చేసుకోరాదని శిరివెళ్ళ - ఎస్సై చిన్న పీరయ్య సూచించారు.మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం, సైబర్ క్రైమ్ , లోన్ యాప్స్ తదితర అంశాలపై అవగాహన కల్పిం చారు.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, ప్రతి ఒక్కరూ అనుగుణంగా నడుచుకొని బాగా చదువు కునే అభివృద్ధిలోకి రావాలని, చదివిన పాఠశాలకు, తల్లిదం డ్రులకు మంచి గుర్తింపును తీసుకొని రావాలని, విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం చేయాలని సూచించా రు. యువత మత్తు పదార్థాల కు బానిస అయితే దానిద్వారా సమాజాన్ని దెబ్బతీసిన వారు అవుతారని హెచ్చరించారు. సైబర్ క్రైమ్ గురించి గుర్తుతెలియని మొబైల్ ఫోన్స్ నుంచి ఓటీపీ లు లాంటివి అడిగినప్పుడు తెలపడం, డబ్బుల కోసం ఆశపడి లింకులు ఓపెన్ చేయడం వంటివి చేయరాదని హెచ్చరించారు.

# గురురాజా బ్యాంక్ కోచింగ్ సెంటర్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

**సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ జూలై 21:**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వంశీధర్ ఆధ్వర్యంలో గురురాజా బ్యాంక్ కోచింగ్ సెంటర్ నందు విద్యార్థినులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న సందర్భంలో సైబర్ నేరగాళ్లు వాటిని అదునుగా చేసుకొని సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుటం జరుగుతుంది. ముఖ్యంగా ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ యూపీఐ ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... ఏ పీకే/ లింక్ / మెసేజీ ఫ్రాడ్... ఏఈపిఎస్ ఫ్రాడ్ , ఫేక్ లోన్ మొదలగు రకాలుగా సైబర్ మోసాలు కావున మీరు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడిన వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ లిటోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ **www.cybercrime.gov.in** ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# వీరేంద్ర సింహారెడ్డి ఇచ్చిన ఆత్మీయ విందులో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 21:**
నంద్యాల నియోజకవర్గ గోస్పాడు సొసైటీ చైర్మన్ గా వీరేంద్ర సింహారెడ్డి ఎన్నికైన సందర్భంగా నంద్యాల పట్టణంలోని 16 వార్డు ఎస్బిఐ కాలనీలో ఉన్న వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండీ ఫయాజ్



మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి వీరేంద్ర సింహారెడ్డి వీరవిధేయుడుగా ఉంటు తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్నాడని, అలాగే పార్టీ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని, అదే విధంగా వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు.


## జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన పి. శ్రీనివాస రెడ్డి



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 21:**
డిజిపి హెడ్ క్వార్టర్ నుండి సాధారణ బదిలీలలో భాగంగా నంద్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా బదిలీ అయిన పి. శ్రీనివాసరెడ్డి నేడు నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ నందు గల స్పెషల్ బ్రాంచ్ నందు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ఐటీ కన్వీనర్ అరబోలు వీరేష్ బాబు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 21:**
నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుపివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధు, జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడుఆధ్వర్యంలో సోమవారం అరబోలు వీరేశ్ బాబు మీద నమ్మకంతో నంద్యాలజిల్లా ఐటి కన్వీనర్ గా బాధ్యతలు ఇవ్వడం



జరిగినది. అలాగే భారతీయ జనతా పార్టీ నాకు ఇచ్చిన పదవిని నేను సమయస్ఫూర్తితో ముందుకు తీసుకువెళ్తానని మనవి చేస్తున్నాను అలాగే నంద్యాల జిల్లా నూతన కమిటీ సభ్యులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములునంద్యాల జిల్లా ఐటి కన్వీనర్ అరబోలు వీరేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# కేసులకు భయపడే నాయకుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కాదు.

## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూలై 21:**
నంద్యాల మండలంలోని అయ్యలూరు గ్రామంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే శిల్పా ర విచంద్రకిషోర్ రెడ్డి బాబుష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర ప్రజలకు నాడు ఎన్నికల సందర్భంగా సీఎంగా ఉన్న చంద్రబాబు ఇచ్చిన హామీలు, చెప్పిన వాగ్దానాలను, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు మోసం చేశారని ఇటువంటి కూటమి నేతలకు ప్రజలు రానున్న కాలంలో తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి తెలిపారు. అయ్యలూరు గ్రామంలో వై ఎస్సార్సీపీ మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, మోసాలను, అక్రమ అరె స్టులను, వైఎస్సార్సీపీ నేతల అక్రమ అరెస్ట్లను, అధికారుల పై వేధింపులను మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. ఎన్నిలక సమయంలో రాష్ట్రంలో సంపద సృష్టిస్తానని చెప్పి నేడు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలంటూ ఊదరగొట్టి నేడు పథకాలను అనులు చేయడంలో ఫెయిల్యూర్ అయ్యాడని, బాబు ష్యూరిటీ



మోసం గ్యారంటీ అని ప్రజలు తె లుసుకున్నారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వై ఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కోరారు. కూటమి నేతలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ నాయకులను, మాజీ ఎమ్మెల్యేలను, ఎంపీలను, అధికారులను కూటమి నేతలు కక్షగట్టి, పగబట్టి అక్రను కేసులు భనాయిస్తున్నారని, జైళ్లలోకి నెడుతూ తీవ్రంగా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కేసులకు భయపడే పార్టీ నె ఎస్సార్ సీపీ కాదని, కేసులకు భయపడే నాయకుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి కాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, నంద్యాల మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బసవేశ్వర రెడ్డి, నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, మాజీ ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, రవికుమార్ రెడ్డి,





వైఎస్ఆర్సిపి జిల్లా జాయింట్ సెక్రెటరీ శివ నాగిరెడ్డి, ఎంపిటిసి రషీద్, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, షఫీ, బాలుడు, అనిల్ రెడ్డి, పులిమద్ది సర్పంచ్ రఘురామిరెడ్డి, వైస్ ఎంపీపీ రంగారావు, సోషల్ రెడ్డి పాల మాబు, వెంకటసుబ్బయ్య, కొత్తపల్లి ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పూసులూరు సర్పంచ్ రామసుబ్బయ్య, మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్టె పైర్ల వినియోగం ద్వారా భూసారం పెంపు.

**జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు లభ్యం.**
**జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 21:**
జిల్లాలో అధిక మోతాదులో ఎరువుల వినియోగం ద్వారా భూసారం తగ్గిపోతుందని అందుకు ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్టె పైర్ల వినియోగం ద్వారా భూసారం పెరిగి ఎరువులు కొనుగోలు ఖర్చు తగ్గుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చి రొట్టె పైర్ల వాడకానికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎక్కువ శాతం ఎరువులు, పురుగుమందు వాడకాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీటి వల్ల ఎన్నో అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పురుగుల మందులకు ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్టె పైర్ల వాడకం ద్వారా భూసారం పెరిగి నేల పటిష్టం అవ్వడమే కాక సాగు ఖర్చు తగ్గి, ఎరువుల వినియోగాన్ని తక్కువగా వినియోగించే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో మిర్చి పంట కూడా ఒకే రకం పంట వెయ్యడం ద్వారా పురుగుల పట్టడం వల్ల ఎక్కువ శాతం పురుగుల మందు వినియోగం పెరుగుతుందన్నారు. అందుకు రైతులు కూడా వేరే రకం వెరైటీల వాడకం కలిగి ఉండాలన్నారు. జిల్లాలో



సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు తొందరపడి ఎక్కువ బ్యాగుల కొనుగోలు చెయ్యకుండా సరిపడా యూరియా మాత్రమే కొనుగోలు చేసేలా గ్రామ సభలు నిర్వహించడంతో పాటు వీటి వల్ల భూసాంద్రత తగ్గి పంట దిగుబడి తగ్గే అవకాశం ఉంటుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పచ్చి రొట్టె పైర్లకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి, పిచికారి మందులను కలెక్టర్, జేసి రైతులకు అందజేశారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలల చిన్నారి పసికందు కు కాలు ఫ్రాక్షర్ కు కారణాలేంటి.?

**ఆరు నెలలు చిన్నారి పసికందు శ్లోక ఫ్రాక్చర్ కు కాణమైన వారిపైన చర్యలు తీసుకోవాలి.**
**ఐసీడీఎస్ పర్యవేక్షణ లోపంతోనే ఇటువంటి సంఘటనలు పునరావృతం.**
**జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఐసీడీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 21:**నంద్యాల జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ సంరక్షణ కేంద్రంలో గత ఆరు నెలలుగా ఉంటున్నటువంటి చిన్నారి పసికందు శ్లోక కు కాలు ఫ్రాక్చర్ కావడం ఏంటనీ , దీనిపై విచారణ జరిపి వివరణ ఇవ్వాలని , ఆరు నెలల పసికందు చేతులు %ం% కాళ్లు ఊపుతూ ఆడుకోవడం – నిద్రపోవడం – కళ్లు తెరిచి చూస్తూ నవ్వడం తెలుసుకాని చిన్నారి శ్లోక కు తీవ్ర స్థాయిలో కాలుకు ఫ్రాక్చర్ ఎలా జరిగిందో తెలపాలని ఆలిండి ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీ (ఏ.ఐ.ఎఫ్.బి) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామినేని రాజునాయుడు , బీసీ–ఎస్సీ–ఎస్టీ–మైనారిటీ విద్యార్థి , యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు , బహుజన ప్రజాసంఘాల సీనియర్ నేత డాక్టర్.! జి.బాలస్వామి డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి పసికందు శ్లోక ను చూడటం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూఆరు నెలల పాప చూడడము చేతులు , కాళ్లు ఆడించడం మాత్రమే తెలిసిన పాపకు ఏ విధంగా ఫ్రాక్చర్ అయ్యిందో విచారణ జరిపించాలని , ఐసిడిఎస్ హెూమ్ లో ఉంటున్న ఐదు మంది పిల్లల పర్యవేక్షణలో ఇంత లోపం జరుగుతుందంటే అధికారుల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడమేనని , ఐదు రోజుల నుంచి ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శ్లోకను నేటి వరకు కూడా ఐసిడిఎస్ పిడి పర్యవేక్షణ చేయకపోవడం చాలా నిర్లక్ష్యమని చిన్న పిల్లల పట్ల ఏ విధమైన శ్రద్ధ ఉందో ఆలోచన చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గారు ఈ ఘటన పైన విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అనాథలైన పిల్లలను ప్రభుత్వము అక్కున చేర్చుకుని వారిని కాపాడే బాధ్యత ఐసిడిఎస్ కు అప్పగిస్తే అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలన చిన్న పిల్లలకు ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయంటే చిన్నపిల్లల పట్ల ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం చేసుకోవాలన్నారు. ఇప్పటికై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని వారు కోరారు.

## ఆటోనగర్లో మౌలిక వసతులు కల్పించాలి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 21:** నంద్యాల పట్టణ శివారు ప్రాంతమైన ఆటో నగర్ లో కార్మికుల వేదన వర్ణనాతీతం అని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న. ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. ఆ ప్రాంతాన్ని పరిశీలించి తెలియజేయడం జరిగింది. నంద్యాల పట్టణంలో ప్రశాంతంగా మెకానిక్ పనులు నిర్వహిస్తూ జీవిస్తున్న తరుణంలో అప్పుడు మెకానిక్ షెడ్లు పట్టణ శివారు ప్రాంతంలో ఉండాలని అప్పటి రాజకీయ నాయకులు అధికారులు ఆటోనగర్లో కొన్ని ఎకరాలు స్థలం కేటాయించి షెడ్లు ఏర్పాటు చేసుకొని ఈ ప్రాంతంలోనే మెకానిక్ పనులు నిర్వహించాలని చెప్పడం జరిగింది. కానీ గత 20 సంవత్సరముల నుండి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది అధికారులు వచ్చినా ఆ ప్రాంతంలో ఒక్క సీసీ రోడ్డు గానీ డ్రైనేజీ గాని ఏర్పాటు చేయలేదు అప్పటినుండి ఇప్పటివరకు అక్కడ మెకానిక్ పనులు చేసుకునే కార్మికులు వర్షాకాలం వచ్చిందంటే మోకాళ్లొత్తు బురదలో వర్షపు నీటిలో వెహికల్ లో పోతూ జారి కింద పడుతూ గాయాలపాలు అవుతూ అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు అయినా కూడా ఈ ప్రభుత్వ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులకు గాని ఏమాత్రం చీమకుట్టినట్టు లేదు ఎలక్షన్లు వచ్చినయంటే అక్కడ రాజకీయ నాయకులు ప్రత్యక్షమై ఏదో ఒక హామీ ఇచ్చి మభ్యపెట్టి వారి ఓట్లు దండుకొని మరలా వారి సమస్యను మరవడం జరుగుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రి ఫారుక్ అధికారులు త్వరగా ఆటోనగర్లో మౌలిక వసతులు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో అక్కడ వర్క్ చేసుకునే మెకానిక్ కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు.

## విద్యార్థుల కడుపులు కొడుతున్న ఎస్సీ హాస్టల్ వార్డెన్ లపై చర్యలు తీసుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 21:**
నంద్యాల విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయులు కు వినతిపత్రం అందజేసిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా నేతలు.సక్రమంగా విధులకు హాజరుకాకుండా విద్యార్థులను గాలికి వదిలేసినటువంటి ఎస్సీ హాస్టల్ వార్డెన్లను సస్పెండ్ చేయాలి.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు కు ఫిర్యాదు చేసి, వినతి పత్రం అందజేసిననంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, మరియు ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా నేతలు.విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేసిన ఎస్సీ హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమాలు నిర్వహిస్తాం.ఈ సందర్భంగా స్థానిక నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినటువంటి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయులు గారి సమావేశంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ల నిర్లక్ష్యంపై మంత్రిగారికి ఫిర్యాదు చేసి నంద్యాల జిల్లా కార్యదర్శి నాగ రాముడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్లో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి వార్డెన్లు సక్రమంగా విధులకు హాజరు కాకుండా, విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా అర్థం కొన్నటువంటి కొన్ని హాస్టల్లల్లో స్థానికంగా ఉండేటువంటి విద్యార్థుల పేర్లను ఆన్లైన్లో ఎక్కించుకొని వారిని హాస్టల్ విద్యార్థులుగా చూపిస్తూ బిల్లులు చేసుకుంటూ సొమ్ము చేసుకుంటు కూడా హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులకు సక్రమంగా భోజనం పెట్టకుండా మెనూ ప్రకారం పెట్టకుండా ఉడికి ఉడకని అన్నం నీళ్ల చారు నీళ్ల పప్పు నీళ్ల చట్నీలు పెడుతూ విద్యార్థులను అర్ధాకలితో కడుపులు మాడుస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మరియు మెనూ ప్రకారం ప్రతిరోజు ఇవ్వవలసినటువంటి గ్రుడ్డు అట్టి పనులను కూడా ఇవ్వడం లేదన్నారు. చికెన్ కూడా వారంలో రెండు రోజులు పెట్టాల్సినటువంటి సందర్భంలో కేవలం ఆదివారం మాత్రమే తూతు మంత్రంగా పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో వార్డెన్లు సక్రమంగా విధులు నిర్వహించకుండా అక్రమాలు చేస్తూ డబ్బులు సంపాదించుకుంటూ, విద్యార్థులకు కడుపులు మాడుస్తున్నప్పటికీ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఏఐవైఎఫ్ నేతలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కి ఫిర్యాదు చేశారు. తక్షణమే అక్రమాలు చేస్తూ సక్రమంగా విధులకు హాజరుకాకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నటువంటి ఎస్సీ హాస్టల్ వార్డెన్లపై చర్యలు తీసుకోకపోతే హాస్టల్లో ఎదుటనే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఉద్యమాలు నిర్వహిస్తామని ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా నాయకులు సాయి శంకర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి.

## రెవెన్యూ, రీసర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 21:** ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం చూపకుండా.. మెరుగైన రీతిలో నాణ్యతగా పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నాణ్యతతో మెరుగైన రీతిలో పరిష్కరించలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ, రీసర్వే అంశాలపై ఎక్కువ శాతం ఫిర్యాదులు రావడం జరుగుతుందని అందుకు ఆర్డీఓలు,తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా ఆర్డీఓలు ప్రతి రోజూ తహశీల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించేలా చూడాలన్నారు. రీఓపెన్, గడువులోపల అర్జీలపై నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి సమీక్ష చేయడం జరుగుతుంది కాబట్టి వాటి పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రజా పరిష్కార వేదికకు వచ్చే విభిన్న ప్రతిభావంతుల కోసం 3 సహాయకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు. 1. రుద్రవరం మండలం, చిన్న కంబళూరు గ్రామం వాస్తవ్యులైన ఎన్.సుధాకర్ వికలాంగుడు సర్వే నంబర్ 270/2 విస్తీర్ణంలో 3 ఎకరాల పొలమును కొందరు నకిలీ పట్టాలతో ఆక్రమించారని సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 2. గోస్పాడు మండలం జిల్లెల గ్రామ వాస్తవ్యులైన తులసిశ్వర్ రెడ్డి తన పట్టా భూమిని ఫ్రీహోల్డ్ నుండి తొలగించాలని కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 168 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. సదురు సమస్యలన్నింటినీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 103 ఫిర్యాదులు.

## విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.

## జిల్లా ఎస్పీ. అధిరాజ్ సింగ్ రాణా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 21:**





నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 103 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి. 1). మూడు నెలల క్రితం కొండమాయపల్లె గ్రామా ప్రెసిడెంట్ మరియు బొజ్జయ్య అనే వ్యక్తులకు సుమారు 1,36,000/-రూపాయల విలువగల 96 బస్తాల వరి ధాన్యాన్ని కొని నాకు మూడు రోజులలో డబ్బులు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వడం లేదని నాకు న్యాయం చేయండని గోస్పాడు మండలం జూలపల్లి గ్రామానికి చెందిన జబ్బార్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2). నేను శిరివెళ్ల నందు ఒక ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా పని చేస్తున్నాను నాకు పొదుపు లక్ష్మి సంఘంలో (సిపిఆర్) పనిచేస్తున్న షేక్. వహిదా అను వ్యక్తి నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి సుమారు 08 లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి చెల్లించకుండా ఇబ్బంది పెడుతుందని నాకు న్యాయం చేయండి అని పటాన్. షరీఫ్ ఖాన్ జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# ఓర్వకల్లు నుంచి విజయవాడకు ప్రతిరోజు విమాన సర్వీస్.

## ఓర్వకల్లు విమానాశ్రయంకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విమానాశ్రయంగా త్వరలో అధికారిక ప్రకటన.

## ఎంపీ డా. బైరెడ్డి శబరి

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 21:**

నంద్యాల జిల్లా ఓర్వకల్లు ( కర్నూలు) విమానాశ్రయం నుంచి రాష్ట్ర రాజధాని (అమరావతి)విజయవాడకు ప్రతి రోజు విమాన సర్వీస్ నడపాలని, విజయవాడకు వెళ్లే విమాన ప్రయాణికులకు అనువుగా సమయ మార్పులు చేయాలని, ఓర్వకల్లు విమానాశ్రయకు గతంలో కేంద్ర ప్రభుత్వం హామీ మేరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని కోరగా త్వరలో అధికారిక ప్రకటన చేస్తామని కేంద్ర పౌర విమానాయశాఖ మంత్రి హామీ



ఇచ్చినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. సోమవారం ఢిల్లీ లో కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలసి వినతి పత్రం ద్వారా కోరారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాయలసీమ ప్రజల ఆకాంక్ష మేరకు దేశం లోనే బ్రిటిష్ పాలకులపై తొలి తిరుగుబాటు నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు ఓర్వకల్లు (కర్నూలు) ఎయిర్పోర్ట్ కు పెట్టాలని, అలాగే నైట్ ల్యాండింగ్ సదుపాయం కల్పించాలని, ఓర్వకల్లు (కర్నూలు) నుంచి విజయవాడ డైలీ విమాన సర్వీస్ నడపాలని, విజయవాడ విమానానికి ప్రయాణికులకు అనువుగా సమయ మార్పు చేయాలని, కొత్త మార్గం చెన్నై ? తిరుపతి ? ఓర్వకల్లు (కర్నూలు) (సోమవారం నుంచి శు క్రవారం) ? చెన్నై విమాన సర్వీస్ కొనసాగించాలని కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుకు వివరించడం జరిగిందని,

అన్నింటినీ దృష్టిలో ఉంచుకొని తప్పకుండా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# నకిలీ పట్టాదారు పాసుబుకుల తయారీ ముఠాను అరెస్టు చేసిన సంజామల పోలీసులు.

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ క్రైమ్ జూలై 21:**

సోమవారం నాడు ఉదయం 11:30 గంటలకు సంజామల మండలం లో నకిలీ పాసుబుక్కులు తయారు చేసిన కేసులో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, వారి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పర్యవేక్షణలో ముగ్గురు వ్యక్తులను కోవెలకుంట్ల సీఐ పి. హనుమంత నాయక్ అరెస్టు చేయడమైనది. వీరి వద్ద నుండి 12 నకిలీ పాసుపుస్తకాలు, 5 %ఔశ్రీవ ఎవవఎ% బుక్కులు స్వాధీనం చేసుకున్నాము.

1. సాయబోయిన ఉపేంద్ర, 29 సంవత్సరాలు, సన్నాఫ్ పాండురంగస్వామి, గొల్ల పేట, సంజామల, నంద్యాల జిల్లా. ప్రస్తుతము ఇంటి నెం. 32/360(ఏ), ఎస్వీవై రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్ బోర్డు దగ్గర, నంద్యాల టౌన్.

2. ఈపూరి వర ప్రసాద్, 49 సంవత్సరాలు, సన్నాఫ్ లక్ష్మీ నారాయణ, ఇంటి నెంబర్7-112, మెయిన్ రోడ్, సంజామల 3. దూదేకుల మహమ్మద్ రఫీ, 32 సంవత్సరాలు సన్నాఫ్ అబ్బాస్ మియా, ఇంటి నెంబర్ 5-145, డొంగు స్ట్రీట్, గడివేముల నంద్యాల జిల్లా.

2023 వ సంవత్సరంలో సంజామల మండల తహశీల్దారు జీవి.మల్లికార్జునరావు అను అతను ఇచ్చిన



ఫిర్యాదు మేరకు సంజామల పోలీస్ స్టేషనులో 2023 వ సంవత్సరంలో కేసు నమోదు చేయడం జరిగింది. సంజామల మండల తహశీల్దారుఆఫీసులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న బషీర్ అహ్మద్,సంజామల గ్రామానికి చెందిన ఉపేంద్ర లు నకిలీ పాసు పుస్తకాలు తయారు చేసి, లేని భూమిని ఉన్నట్లుగా పేరుసోముల, గిద్దలూరు, ఆర్.లింగందిన్నె, ముదిగేడు ప్రాంతాల్లో కొత్త సర్వే నంబర్లు సృష్టించి 55 మందికి నకిలీ పాసుబుక్కులు ఇచ్చి ఆన్లైన్ ఎక్కించినారు. ఒక్కొక్కరికి 5 ఎకరాలు చొప్పున వ్రాసి ప్రజల వద్ద నుండి ఒక్క పాసుబుక్కుకు 30,000/- రూ,, డబ్బులు తీసుకుని ఇచ్చినారు. వీరిలో సుమారు 49 మంది వేరు వేరు బ్యాంకులలో లోను కూడా సుమారు 80 లక్షలు తీసుకున్నారు.

ఈ కేసులో దర్యాప్తులో భాగంగా ఇంకా కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చినాయి. ఉపేంద్రకు, బషీర్ అహ్మదుకు తెలిసిన సంజామల గ్రామానికి చెందిన ఈపూరి వరప్రసాద్, గడివేములకు చెందిన దూదేకుల మహమ్మద్ రఫీ, దూదేకుల పెద్ద జమాల్ బాషా,కర్నూలు టౌన్ కు చెందిన అబ్దుల్ సత్తార్, కంపమల్లకు చెందిన వరప్రసాద్ లు అమాయకులను ఎన్నుకొని వారికి నిజం చెప్పకుండా లేని భూమిని ఉన్నదిగా చెప్పి ఈ నకిలీ పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది మరియు 2018లో అప్పటి ఎమ్మార్వో ఎద్దుల ఎలిజిబెత్ ఆన్లైన్ కు అప్రూవల్ చేసింది అని తెలిసింది. 06 సర్వే నంబర్లు సృష్టించి 321.83 ఎకరాలు లేని భూమిని ఉన్నదిగా చూపించి 67 మందికి ఆన్లైన్ ఎక్కించినారు, 55 మందికి పాస్ బుక్ లు ఇచ్చినారు. వీరి వద్దనుండి మొత్తం 12 పాసుబుక్కులు అందులో 5 టైటిల్ డీడ్ బుక్కులు స్వాధీనం చేసుకోవడమైనది ఈ పాసుబుక్కులు తీసుకున్న వారందరూ సంజామల, కోవెలకుంట్ల, గడివేముల, నందికొట్కూరు,కర్నూలు జిల్లాకు చెందిన వారుగా తేలింది. ప్రభుత్వ సొమ్ము లోన్ క్రింద తీసుకున్న వారందరూ లోన్లు తిరిగి కట్టాలి లేకపోతే వారు కూడా ఈ కేసులో ముద్దాయిలవుతారు.

# కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారు.

## జగన్ చేసిన పాపాలు ప్రజల పాలిట శాపాలు గా మారాయి.

## వర్షం సైతం లెక్కచేయకుండా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి మదనపల్లె జూలై 21:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మదనపల్లెలో ఎమ్మెల్యే షాజహాన్ బాష ఆధ్వర్యంలో మదనపల్లెలో నిర్వహించిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు . అనంతరం వర్షం సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని, వారికి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న తల్లికి వందనం, పెన్షన్ పెంచి ఒకటవ తేదీ ఉదయాన్నే అందించడం, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వంటి సంక్షేమ పథకాలు చేస్తున్న అభివృద్ధి పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం



చేస్తున్నారని అన్నారు. కానీ గతంలో చంద్రబాబు పేద ప్రజల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను జగన్ తన ఐదేళ్ల పాలనలో ప్రజలకు అందించకుండా తిరిగి వాటిపై లబ్ధిదారుల పేరిట బ్యాంకులలో రుణాలు తీసుకున్నాడని అది ఇప్పుడు ప్రజలకు శాపాలుగా మారాయని ఇప్పుడు లబ్ది దారులకు బ్యాంకుల నుండి అప్పులు కట్టమని నోటీసులు వస్తున్నాయని అన్నారు, తమకు చేయని అప్పుకు నోటీసులు ఏంటని లబ్ధిదారులు ఆందోళన



చెందుతున్నారని అన్నారు, రాబోయే రోజుల్లో టిడ్కో ఇళ్లను అన్ని సౌకర్యాలు కల్పించి లబ్ధిదారూలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి లు , బూత్ ఇంచార్జీలు ,వార్డు అధ్యక్షులు , సాధికార కన్వీనర్ లు , మైనారిటీసెల్ నాయకులు , బీసీ సెల్ నాయకులు , యూనిట్ ఇంచార్జ్ లు , ఇంకా వార్డులోని పలువురు నాయకులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ గృహాలలో పక్కాగా పారిశుద్ధ్యం ఉండాలి.

## పి 4 గ్రామ సభలు త్వరగా పూర్తి చేయాలి.

## కుక్క కాటు, డెంగ్యూ, డయేరియా, నీటి కాలుష్యం నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 14 :**

జిల్లాలోని సంక్షేమ గృహాలలో పక్కాగా పారిశుధ్యం నిర్వహణ ఉండాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ఎరువుల అందుబాటు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, పి 4 పథకం, వర్షాలు, తల్లికి వందనం, సూర్యఘర్, కుక్క కాటు, డెంగ్యూ, డయేరియా, నీటి కాలుష్యం నివారణ, తదితర అంశాలలో అధికారులకు కలెక్టర్ సూచనలు జారీ చేశారు.

**సంక్షేమ గృహాలలో పారిశుధ్యం పక్కాగా ఉండాలి .**


ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో పర్యటిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులతో కలిసి స్థానిక వసతి గృహాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి వసతి గృహాల్లో విద్యార్థినిలు పొందుతున్న సౌకర్యాలపై తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు వసతి గృహాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారని పేర్కొన్నారు. అదేవిధంగా స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత జిల్లా అధికారులు వసతి గృహాల బాత్రూమ్స్, వ్యక్తిగత పారిశుద్ధ్యంపై విద్యార్థినిలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఉన్న అంగన్వాడీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**అక్రమ నిర్మాణాలకు ఉండకుండా చూడాలి.**

జిల్లాలో ఎక్కడైనా ఏదేని శాఖకు సంబంధించి అక్రమ నిర్మాణాలు ఉంటే వాటిని తొలగించడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. వాటి నిర్మూలన సమయంలో శాంతి భద్రతలు, మతపరమైన సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం తగు ఆదేశాలు, మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఉన్నతాధికారులను సంప్రదించి నిర్ణయాలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**పి4 గ్రామ సభలు త్వరితగతిన పూర్తి చేయండి.**

పి4 బంగారు కుటుంబాలకు చేయూతకు సంబంధించి ఏ గ్రామంలో ఐతే మార్గదర్శులుగా నమోదై ఉంటారో వారి వివరాలు తప్పనిసరిగా మండల స్థాయి అధికారుల వద్ద ఉండాలన్నారు. అదే విధంగా వార్డుల వారీగా వారిని పిలిపించి సమావేశాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా స్పెషల్ ఆఫీసర్లు ఒక




బంగారు కుటుంబాల ఇంటికి వెళ్లి పి4 యాప్ లో వారి వివరాలను నమోదు చేయాలన్నారు. పి4 గ్రామ సభలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 43,021 బంగారు కుటుంబాలుగా నమోదయ్యారని, ఇంకా అర్హులైన వారు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.

**వర్షాల పట్ల అప్రమత్తత అవసరం.**

జిల్లాలో వాతావరణ శాఖ సూచనల మేరకు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఉన్న మట్టి గృహాలకు విఆర్ఓల ద్వారా నోటీసులు అందజేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాత్రిళ్లు ఎవ్వరూ సదరు మట్టి గృహాల్లో నిద్ర చేయకుండా విఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా ఎక్కడైనా చెరువు కట్టలు బలహీనంగా ఉంటే వాటిని సరి చేసేందుకు సంబంధిత శాఖ అధికారులు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. వర్ష కాలంలో కూడా నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అందుకు తగు నివారణ చర్యలు తీసుకోవాలని డిపిఓ, డిఎంహెచ్ఓ, మున్సిపల్ కమీషనర్లను కలెక్టర్ ఆదేశించారు.

**అర్హులైన లబ్ధిదారులకు తల్లికి వందనం అందేలా చూడాలి.**

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సు కోసం తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. అర్హులైన వారికి సదరు నగదు జమ కావడం లేదని ప్రజా ప్రతినిధులు దగ్గరికి వెళ్లడం జరుగుతోందన్నారు. లేని భూమి ఉన్నట్టు, 4 వీలర్ ట్యాగ్, ఆదాయపు పన్ను కడుతున్నారనే కారణాల వల్ల జమ అవ్వలేదని దృష్టికి వస్తోందన్నారు. అందుకు తహశీల్దార్లు, ఆర్టీఓలు చర్యలు తీసుకోవడంతో పాటు సంబధిత పత్రాలను సచివాలయాల్లో అందజేసేలా ఆయా శాఖల అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు.

పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా గ్రామాల్లో వెలుగులు నింపండి. పిఎం సూర్య ఘర్ పథకం ద్వారా 26 మండలాలను 26 బ్యాంకులు లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయడానికి ముందుకు వచ్చాయన్నారు. సదరు లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా వారికి అవగాహన కల్పించి పని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కుక్క కాటు, డెంగ్యూ, డయేరియా, నీటి కాలుష్యం నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులతో పేర్కొన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీవోలు, ఎస్డీసీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డివిజన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీరమల్లు కోసం చాలా కష్టపడ్డాం



## మూవీని ప్రమోట్చేయడంనాకు తెలియదు -ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా ఎఎం రత్నం పేరు సిఫారసు
## మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ వెల్లడి

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' మూవీ జులై 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈసందర్భంగా టీమ్ స్పెషల్ ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పోడియం లేకుండా మాట్లాడటం కష్టంగా ఉందని నవ్వుతూ పవన్ తన స్పీచ్‌ను ప్రారంభించారు. నా జీవితంలో సినిమాపరంగా మీడియాతో మాట్లాడడం ఇదే తొలిసారి. సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. దీనికోసం ఇంత కష్టపడ్డాం అని చెప్పడం నాకు మొహమాటంగా ఉంటుంది. నేను ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో నా ఫొటోలు కూడా పేపర్లో వేయలేదు. దీంతో పబ్లిసిటీ లేకుండానే నా సినిమాలు రిలీజ్ అయ్యాయి. సినిమా గురించి నాకు ఏం మాట్లాడాలో తెలియదు. . సినిమాను తెరకెక్కించాలంటే ఎన్నో యుద్ధాలు చేయాలి. మన చిత్ర పరిశ్రమని పాన్‌ఇండియా స్థాయికి తీసుకువెళ్లిన వ్యక్తి రత్నం. ఈ సినిమా చాలా ఒడుదొడుకులు ఎదుర్కొంది. నేను పాలిటిక్స్‌కు వెళ్లిపోయిన తర్వాత సినిమాకు -టైం ఇవ్వలేకపోయాను. అయినప్పటికీ నా బెస్ట్ ఇచ్చాను. గతంలో నేను నేర్చుకున్న మార్షల్‌ఆర్ట్స్ ఈ సినిమాకు ఎంతో పనికి వచ్చిందని పవన్ వివరించారు. ఈ సినిమాకు క్లైమాక్స్ ఆయువుపట్టు-. కోహినూర్ వజ్రం చుట్టూ కథ తిరుగుతుంది. క్రిష్ చాలా మంచి కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. ఆయనకు మా టీమ్ అందరి తరఫున కృతజ్ఞతలు. ఒక్కోసారి ఇండస్ట్రీ చాలా కఠినంగా ఉంటుంది. రత్నం ఎంతో ముందుచూపు ఉన్న నిర్మాత. ఆయన ఈ సినిమా కోసం ఎంతో నలిగిపోయారు. ఈ సినిమా పూర్తవుతుందా, లేదా? అని అనుకున్నప్పుడు దీనికి కీరవాణి ప్రాణం పోశారు. ఒక్కోసారి డబ్బులు, సక్సెస్ కోసం కాదు ఇండస్ట్రీ బాగుకోరే వ్యక్తుల వెంట నిలవడం ఎంతో ముఖ్యం. అందుకే ప్రత్యర్థులు తిడుతున్నా ఈ మీటింగ్‌కు వచ్చాను. ఫిల్మ్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రత్నం పేరును ప్రతిపాదించాను. నాకు సినిమా అన్నం పెట్టింది. సినిమా అంటే నాకు ప్రాణవాయువుతో సమానం అని పవన్ తెలిపారు. మన ప్రభుత్వం చిత్రపరిశ్రమను ఎంతో ఆదరిస్తోంది. అందుకే ఈ సినిమా ప్రచారంలో భాగం కావాలని వచ్చాను. చిరంజీవి కుమారుడైనా, తమ్ముడైనా ఎవరైనా టాలెంట్ లేకపోతే నిలబడలేరు. రేపు నా కుమారుడైనా అంతే. ఇక్కడ ప్రతిభే ముఖ్యం అని పవన్ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం తెల్లవారుజామున 2 గంటలకు లేచి కష్టపడేవాడిని. జ్యోతికృష్ణ ఎంతో సత్తా ఉన్న దర్శకుడు. ఈ సినిమా ఫలితం పూర్తిగా ప్రజల చేతిలో ఉంటుంది. మిగతా వారితో పోలిస్తే నేను కొన్ని పనులు చేయలేను. సుస్వాగతం సినిమాలో బస్సు మీద ఎక్కి డ్యాన్స్ చేయమన్నారు. నేను చేయలేక చచ్చిపోయా. యాక్షన్ సీక్వెన్స్ కూడా మార్షల్ ఆర్ట్స్ చేశా కాబట్టి అవగాహన ఉంది. టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అని వేరు చేయడం నాకు నచ్చదని పవన్ అన్నారు. ఈ సినిమాలో 20 నిమిషాల ఫైట్ సన్నివేశానికి పవన్‌కల్యాణ్ కొరియోగ్రఫీ చేశారని దర్శకుడు జ్యోతికృష్ణ చెప్పారు. పవన్‌తో నటించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు- నటి నిధి అగర్వాల్ అన్నారు.



## పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం. అందుకు దీటు-గానే బుచ్చిబాబు సినిమాని రూపొందిస్తున్నారు. తాజాగా చెర్రీ లుక్‌తో ఆ అంచనాలు మరింత పెరిగాయి.

## పెద్ద హీరోలతో నటించడం వేస్ట్! : నిత్యామీనన్



దక్షిణాది చిత్రసీమలో ట్యాలెంటెడ్ హీరోయిన్లలో నిత్యామీనన్ ఒకరు. చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె... స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. 'అలా మొదలైంది' సినిమాతో తెలుగులోని ఎంట్రీ ఇచ్చింది. మలయాళం, తెలుగు, తమిళ్, కన్నడ చిత్రాలలో నటించిన నిత్య... బాలీవుడ్ లో సైతం మెరిసింది. 'భీమ్లా నాయక్' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో నటించలేదు.తాజాగా బడా హీరోలపై ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. పెద్ద హీరోల సినిమాల్లో నటించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని నిత్య చెప్పింది. చిన్న హీరోల సినిమాల్లో నటిస్తేనే హీరోయిన్లకు మంచి పేరు వస్తుందని, కిక్ ఉంటుందని తెలిపింది. తన పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే ఆ చిత్రంలో నటిస్తానని చెప్పింది. అందుకే సినిమాలకు లాంగ్ బ్రేక్ తీసుకున్నానని తెలిపింది.

## మరో తెలుగు మూవీలో ఉపేంద్ర!



ప్రముఖ కన్నడ నటుడు ఉపేంద్ర పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న తెలుగు సినిమాలో నటించేందుకు అంగీకరించినట్లు సమాచారం. ఆయన దర్శకత్వం వహించిన అనువాద చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఉపేంద్ర, ఆ తర్వాత నేరుగా పలు తెలుగు సినిమాల్లో నటించి ఇక్కడి ప్రేక్షకుల అభిమానాన్ని పొందుతున్నాడు. కన్యాదానం, ఒకే మాటతో మొదలై సన్నాఫ్ సత్యమూర్తి, గని వంటి చిత్రాల్లో ఉపేంద్ర నటించారు.ప్రస్తుతం రామ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఆంధ్ర కింగ్' సినిమాలో ఉపేంద్ర ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. దీంతో పాటు ఆయన మరో తెలుగు సినిమాకు కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ఇటీవల ఉపేంద్రను 'పేపర్ బాయ్' ఫేమ్ జయశంకర్ కలిసి కథ వినిపించారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో నిర్మించనున్న ఈ కథకు ఉపేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. దాదాపు వంద కోట్ల రూపాయల వ్యయంతో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

## ఆలియా ఇంతకుముందు ఎన్నడూ లేనంతగా!



కొత్త కుర్రాడు అహాన్ పాండే -కొత్తమ్మాయి అనీత్ పద్దా జంటగా నటించిన %-%సైయ్యారా%-% ఈ ఏడాది బెస్ట్ ఓపెనర్ గా రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించారు. ఈ అద్భుత ప్రేమకథా చిత్రానికి మోహిత్ సూరి దర్శకత్వం వహించారు. ఆషిఖీ 2, ఏక్ విలన్ తర్వాత మోహిత్ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రంగా ఇది నిలిచింది. సయ్యారాపై ఇంతకుముందు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో నటించిన డెబ్యూ నటులను, మోహిత్ సూరిని ఆయన ప్రశంసించారు. ఈ సినిమా చూసిన తర్వాత అగ్ర కథానాయిక అలియా భట్ తన ఇన్‌స్టాలో ఒక నోట్ రాసింది. అహాన్ -అనీత్ నటనపై అలియా ప్రశంసల వర్షం కురిపించింది. నేను చివరిసారిగా ఇద్దరు నటులను ఇంత విస్మయంతో ఎప్పుడు చూశానో గుర్తులేదు. నా కళ్ళలో నక్షత్రాలతో.. మీ కళ్ళలోని నక్షత్రాలను చూస్తున్నాను. మీరిద్దరూ ఇంత గొప్ప వ్యక్తిత్వంతో.. ఇంత నిజాయితీతో ప్రకాశిస్తున్నారు.. నేను మిమ్మల్ని మళ్ళీ మళ్ళీ చూడగలను. నిజాయితీగా చెప్పాలంటే.. నేను మళ్లీ ఈ సినిమా చూస్తాను!" అంటూ ఆలియా వ్యాఖ్యానించింది. ఈ సినిమాను తెరకెక్కించిన మోహిత్ సూరి పైనా ఆలియా ప్రశంసలు కురిపించింది. ఎంతటి గొప్ప అనుభూతి..ఎంతటి అద్భుత సంగీతం! సినిమాలు మాత్రమే మీకు ఇలాంటి అనుభూతినిస్తాయి. సైయారా హృదయంతో, ఆత్మతో నిండి ఉంది. మీతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అందమైన సృష్టికి అభినందనలు. ఇది కేవలం సినిమా కాదు.. అంటూ ప్రశంసల వర్షం కురిపించింది ఆలియా.